"......—"

"ఎంతపనిచేశావు ? అలివేణీ—— నీదీతప్పుకాదులే——కర్మ కలితులంకాదుకదా?"

"తరువాత పశ్చాత్తాప మనుభవించుదురుగాని, యిప్పట్లో విశ్రాంతి మీకవసరం. బాధనివారణవతోందంటున్నారుగా? నిద్రించండి విసురుతోంటా."

"——"

"యశోవంతులగుట కష్టతరంగాని అపకీర్తిపాలగుట సులభసాధ్యము. అపకీర్తిపరిహారనిం దాస్థానము——యీవిసనకర్రకూడా అలివేణికర్——అలివేణీకర్ అంటోంది విసురుతోంటె ఎంతైనా వాడిదేమహిమ."

"ఊఁ——"

"——"

# వెంకటేశంగారి వేదాంతం.

ముళ్లపూడి వెంకట సుబ్రహ్మణ్యంగారు.

వెదురుపాక అగ్రహారంలో అచ్చెన్నావధాన్లుగారి బుచ్చన్నశాస్త్రికి రవణక్క ఒక్కతే కూతురు. కూతురుని ఒదిలిపెట్టుండలేక శాస్త్రి అల్లుడు వెంకటేశాన్ని యిల్లరికం తెచ్చుకున్నాడు. వెంకటేశం నిరక్షరకుక్షి. ఆ పూటకేనా గతిలే—కు. మంచి తిండిపోతు. తీసికెడితే చాలని అత్తారింటి కొచ్చాశాడు. చదువురాకపోవడం చేత వ్యవసాయం డ్యూటీలో పెట్టారు అల్లుణ్ణి. అడ్డమయిన చాకిరీ చేస్తూ అత్తారింట్లో కాలక్షేపం చేస్తూవున్నాడు. యిల్లావుంటోంటే స్వర్గానికెళ్లింది వెంకటేశంపెళ్ళాం.

యేంచాస్తాడు-అత్తారు వెళ్లకొట్టేశారు. కుండలు డింకీలు కొట్టేయి. యేంచెయ్యనురా భగవంతుడా అనుకొన్నాడు. ఓయెత్తు యెత్తాడు. యేడుకొండలవాడా వెంకటరవణా అని తిరపతి కొండకు వెళ్లే బిచ్చగాండ్రతో స్నేహం చేశాడు. వారి దయసంపాదించి వాళ్లతో తిరపతి వెళ్లాడు. తల వెంకటరమణమూర్తి కిచ్చాశాడు.



తిరిగీ వాళ్లతో వచ్చాశాడు. వాళ్ల సాయంవల్ల తిన్నగా విశాఖపట్నం దగ్గర పాడూరు అగ్రహారం జేరేడు. అది రెండువందల బ్రాహ్మణ అగ్రహారం.

తెల్లవారడం తోనే పెద్దపట్టెవర్థనాలు, కషాయిబట్టలు, తులసిపేరు మెళ్లోకొన్ని చెవులకు కొన్ని చేతులకుకొన్ని స్ఫటికతావళం తిప్పుతూ కృష్ణాజినంమీద కూచొని చెట్టుకింద తయారై య్యాడు పూరుబయట. యెవరో మహాత్ముడు వచ్చాడు. చాలాగొప్పవాడు. అని వూళ్లోబు కారయింది. రోజూ ఒక్కయింటి చొప్పున ఆయనకు పాలు, పళ్లు,సమర్పించుటకు సంకల్పించారు. పురుషులకన్న స్త్రీలకు భక్తి యెక్కువకలిగింది. అందులో లేటుసువాసినీలకు ఆవేశం గలిగింది. అందరూ వచ్చి స్వామిచుట్టూ కూర్చునే వారు. స్వామి పగలు అస్తమానం యెవరితోను మాటాడరు. రాత్రి ఆయనకు దయవచ్చిన భక్తుని తోమాట్లాడు దురు. అదేనా వేదాంతాన్నిగురించి. స్వామికి ఒక చిన్నగృహం కట్టించాలని బుద్ధిపుట్టింది భక్తురాండ్రకు. ఒకాఆవిడ మెళ్లోనానిచ్చేశింది. హారం ధారపోసేసింది యింకోభక్తురాలు, భూమిఅమ్ముకున్న డబ్బు యిచ్చేశింది ఒక వెధవావిడ. డబ్బుపోగయింది. ఒకచిన్నయిల్లు కట్టేరు. స్వామిని అందులో ప్రవేశపెట్టేరు.

వూళ్లు వూళ్లంట స్వామిమహత్తు వ్యాపించింది. ఆయన భోజనం చేయడు. మలమూత్రాదులు లేవు. అవతార పురుషుడు. అని కొందరు, కేవలం శ్రీవెంకటేశ్వర్లవారే యీఆకారంతో వచ్చారు. పగలస్తమానం యీలోకంలో వుండి రాత్రిఅవడం తోనే కొండకు వెళ్లిపోతారు. భక్తులను తరింపజేయుటకు వుపదేశం చేస్తారు. అని కొందరు చెప్పుకొనజొచ్చిరి. వూళ్ళవూళ్ళనుండి జనులు వచ్చి స్వామిదర్శనం చేసుకొని తరించి పోయేవారు. అందులో స్వామి చుట్టూ లేటుసువాసినీలు, వారివెనుక సువాసినీలు, వారివెనుక పురుషులు కూర్చుని భజనలు చేస్తూండడం కద్దు. స్వామివారికి గూడ యేంకారణంచేతో లేటుసువాసినీలు అందులో పడుచువాళ్ళంటే పరమప్రీతి! యెందుకంటే వాళ్లకు స్వామియందు యెక్కువ భక్తి! యింతెందుకు స్వామివారికిసకల సేవలు వాళ్లేచేయుట ఒక పడుచువెధవావిడ స్వామివారికి విసరును, రెండవావిడ కాళ్లు కడుగును. మూడవావిడ తుడుచును. సాయింత్రం అయ్యేటప్పటికి అందరూ యిళ్ళకు వెళ్లిపోదురు స్వామి శెలవిచ్చిన వెధవావిడ తప్ప. ఆవిడకు ఆయన వుపదేశమిచ్చుచుండును.

యిల్లావుంటోండగా వెంకటేశంగారి అత్తారు వూళ్ళోవుండే సుబ్బయ్యకాపుకు స్వామిమహత్తు రూమరుగా తెలిసి, స్వామిదర్శనం చేసుకోడాని కొచ్చాడు. చూశేటప్పటికి అనుమాలు పట్టేశాడు వెంకటేశాన్ని. దీని పాలూమూలం తెలుసుకోవాలనుకున్నాడు. యిప్పట్లా సాయింత్రి అందరూ వెళ్లిపోయారు గాని కాపు దగ్గరగావు



న్న ఒకాచెట్టుపక్క నక్కేడు. అందరూ వెళ్లిపోయిన తరవాత స్వామివారు కాషాయిబట్టలు

తీసిపారేశారు. తెల్లటిబట్టలు కట్టుకున్నారు. జపం చాలించేరు. వెధవావిడతో లోపలికెళ్ళి గదితలుపు వేసుకున్నారు. తెల్లవారకట్ల మూడుగంటలయ్యే టప్పటికల్లా గదితలుపులు విడిపోయేయి. స్వామి తొందరగా యప్పట్లా కాషాయిబట్టలు ధరించి, లేడిచర్మంమీద తులసిపూసలతావళాలు ధరించి స్ఫటిక మాల తిప్పుతూ తయ్యారయ్యేడు! వెధవావిడ యెదురుగ తావళంతిప్పుతూ, కళ్లుమూసుకొని కూర్చుంది. యీ ముచ్చటంతా కనిపెట్టాడుకాపు. అమ్మ. దొంగముండాకొడకా అనుకున్నాడు. వూళ్లోకెళ్ళాడు పృదయాన్నే, పెద్దపిన్నలని పోగుచేశాడు. సంగతంతా చెప్పేశాడు. ఆనాడు సాయంత్రం వాళ్లకి చాటుగా తను కనిపెట్టిందంతా చూపించాడు అద్దం కట్టినట్టు. యిదంతా కనిపెట్టి తెల్లారే టప్పటికి పురాయించాడు స్వామి.

భయభక్తులు లేకుండా, స్వతంత్రించి వస్త్రావాహనాలు పోగొట్టినందుకు చివాట్లు తిన్నారు సువాసినీలు. త్మపడుచు వెధవ కూతుళ్లను పరపురుషుని వద్ద వేదాంతముకు వప్పజెప్పిన తల్లిదండ్రిలు యిల్లుదూరేరు సిగ్గుదెచ్చుకొని. తేనె భామలతోకూడిన మెట్టవేదాంతం పొట్టకోసమను ప్రపంచజ్ఞానంలేని పెద్దమనుష్యులు డబ్బుతగలేసుకున్నామని విచారించేరు.

---

# నిక్ నేమ్సు యొక్క ప్రభావము

కాంచనపల్లి వేంకటరంగారావుగారు.

కాలగమనం వాయువేగముతో పాటిఅని చెప్పొచ్చు నాజీవితములో జరిగిపోయిన విషయాలన్నీ నామనోవీధిలో శిలాశాసనాలవలె నాటుకపోయాయి. నేను ముసిలితనాన్ని పొందడం, Dentist నాబొక్కిపడవడలుచూచి జాలిపడి మరమ్మత్తు చేయడానికి సన్నాహపడుతూవుండేవాడు గాని లాభం లేకపోయిగాబోలు వూరుకున్నాడు. అస్వాభావికమగు వస్తుజాలసమ్మేళనలతో ప్రకృతిసిద్ధమగు కాటికి జవసత్వాలు కలిగించి నూతనత్వం యివ్వలేరని విధిని మించినది మరొకటిలేదని వయసొచ్చిన కొన్నాళ్ళకు తెలిసింది. జీవితపరిమాణం చాలాతక్కువ. అతక్కువ కాలంలోనే యెక్కువపరిణామాలు చెందడంకూడా సహజం. చాలామంది జీవితం కడు దుర్భరంగా వెళ్ళిస్తూయుంటారు. ఏకాలదిమందో మరికొన్నాళ్లుయింకా బ్రతికుంటే బాగుండునని అనుకొనేవారు కూడా లేకపోలేదు. బ్రతకడానికి అంతఆశ నాకూను.

పైమోస్తరు వేదాంతంలోపడి నేనోనాడు ఆలోచించుకుంటూ కుంపటిముందు కూర్చుంటే, చిన్నతనపు నాచరిత్ర, విద్యార్థిదశ, వివాహావస్థ, కార్యకలాపాలు, కుటుంబపోషణ (సంతానకాండ) యివన్నీ జ్ఞాపకంవచ్చాయి వొకటితరువాతి నొకటిగా సముద్రంలోవచ్చే పెద్దపెద్ద కెరటాల్లాగ. ఇంకా యెన్నో సంగతులు నామనఃపథమునుండి కదలిపోజొచ్చాయి కాని, అన్నిటిలో ముఖ్యంగా నానిక్కులువిషయ యైనచరిత్ర మరపునకురానిది. 'మరవరానిది' అనిపించేది